చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
శుక్రవారం
1.08.2025

సంపుటి : 15 సంచిక: 320
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## స్వియాటెక్ ముందంజ

ఇటీవలే ముగిసిన వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్ గెలిచిన జోష్‌లో ఉన్న పోలండ్ బామ ఇగా స్వియాటెక్.. యూఎస్ ఓపెన్‌కు ముందు జరుగుతున్న మాంట్రియాల్ ఓపెన్‌లో శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో స్వియాటెక్.. 6-3, 6-1తో హన్యు (చైనా)పై అలవోక విజయం సాధించింది.

### స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో

# అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఉండాలి



- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ పై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని, జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అవే ప్రమాణాలు ఉండాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ పై ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన వసతులు, జేఎన్ఎస్ లో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు కావాల్సిన సదుపాయాల గురించి జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఎమ్మెల్యేలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో తెలంగాణలోనే అత్యుత్తమ సౌకర్యాలు ఉండాలన్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్ల గురించి స్పోర్ట్స్ అధికారులు తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఇంటర్మీడియట్ వరకూ విద్యను అందించినట్లయితే అండర్ 19వరకు వివిధ క్రీడల్లో రాణించే అవకాశం కలుగుతుందన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ను కూడా కలిసి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు గురించి వివరించినట్లు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా హనుమకొండ జేఎన్ఎస్ లో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్లో సౌకర్యాలు కల్పించాలని, మరమ్మతులు చేయించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్లో ఇండోర్ అవుట్ డోర్ హాస్టల్స్ సౌకర్యం ఉండాలని, తరగతి గదులు వాటర్ సప్లై, ట్రాక్స్, తదితర వసతులు ఉండాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వ నుండి మంజూరు చేయిస్తామన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూలులో గేమ్స్, స్పోర్ట్స్ కు సంబంధించిన క్రీడా పరికరాలు ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలో స్పోర్ట్స్ స్కూలు ఏర్పాటుకు కావలసిన భూమిని త్వరగా గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ కు సూచించారు. తాత్కాలికంగా స్పోర్ట్స్ స్కూల్ ను నిర్వహిస్తూనే శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ ను పూర్తి చేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఇతర శాఖల అధికారులు కృషి చేయాలి అన్నారు. హైదరాబాద్ లోని హకీంపేట స్కూల్ కంటే బెస్ట్ స్కూలు జిల్లాలో ఏర్పాటుకు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు కృషి చేయాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు తమకు గైడ్ గా వ్యవహరించాలన్నారు. హనుమకొండలోని జేఎన్ఎస్ లో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ భవనాలకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులను చేయించేందుకు ఆర్ అండ్ బి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సంయుక్తంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు, భవనాలలో మరమ్మతులు పునరుద్ధరణ పనుల పరిశీలనకు తనతోపాటు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం పరిశీలిస్తామని, అక్కడే ఆయా అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ను ఎమ్మెల్యే ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్న భవనాలకు మరమ్మతులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సరిపోను నిధులు ఉండాలని, జిల్లాలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సరిపోను ల్యాండ్ ను ఇద్దామన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అందరం కలిసి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ కు ఆగస్టు 15 నుండి ఆపరేషనలైజ్ కావాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ కు కావాల్సిన 20 ఎకరాల భూమిని గుర్తించి దానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు తెలిపారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ భవనాలకు చేపట్టాల్సిన మరమ్మతులకు సంబంధించి ఆర్ అండ్ బి పర్యవేక్షణ చేసి నివేదికను రేపటి వరకు అందజేయాలన్నారు.

జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల వరకు హనుమకొండ జేఎన్ఎస్ లోని భవనాలు, ఇండోర్ స్టేడియంలోని భవనాలకు మరమ్మతు చేయాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఈఈ అశోక్ కుమార్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు కావలసిన వాటి గురించి ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. అజీజ్ ఖాన్, స్పోర్ట్స్ అథారిటీ టెక్నికల్ డిడి చంద్రారెడ్డి, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డిలతో కేసీఆర్ భేటీ

చట్టం ప్రతినిధి కామారెడ్డి : సిద్దిపేట జిల్లాలో ఎర్రవల్లిలోని తన ఫాం హౌస్ లో కెసిఆర్ తో కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లతో గురువారం భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక, ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## అధికారులు వార్డులలో పర్యటించాలి

- ప్రజలకు వార్డు ఆఫీసర్లు అందుబాటులో ఉండాలి
- సిద్దిపేట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి




**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు తో కలిసి సాధారణ సమావేశాన్ని నిర్వహించిన మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు మొదట ఎజెండాలో పొందుపరచినటువంటి 30 అంశాలను మేనేజర్ శ్రీనివాస్ చదివి వినిపించగా పాలకవర్గం సభ్యులు అట్టి అంశాలకు తమ ఆమోదాన్ని తెలియజేసారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ..పట్టణంలోని కొన్ని వార్డులలో వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉంటుందని ఛైర్పర్సన్ దృష్టికి తీసుకరాగా వెంటనే మున్సిపల్ డి.ఈ మరియు ఏ.ఈ లు పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి అవసరమగు చోట వెంటనే మొరం పోసి చదును చేపించాలని మరియు అన్ని వార్డులలో పెండింగ్ పనులపై ఒక నివేదిక తయారుచేసి అందించాలని ఆదేశించారు. వర్షాకాలం కావున వార్డు ఆఫీసర్లందరూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. సిద్దిపేట పట్టణ పారిశుద్య నిర్వహణపై అధికారులపై మండిపడ్డ మున్సిపల్ ఛైర్పర్సన్ మంజుల రాజనర్సు . పట్టణంలో బ్లాక్ స్పాట్స్ రోజురోజుకు పెరిగిపోతున్నాయని పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.వర్షాకాలం కావున ప్రజలు కూడా తమ చుట్టూ ఉండే పరిసర ప్రాంతాల్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పట్టణంలో దోమల పిచికారీ ప్రతిరోజు నిర్వహించాలని, ప్రజలందరూ చెత్తను మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు.విలీన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని పట్టణ కౌన్సిలర్లు అన్నారు. నిధులు లేక పట్టణంలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మాజీ మంత్రి, ఏమ్మెల్యే హరీష్ రావు కృషి, సహకారంతోనే సిద్దిపేట పట్టణం ఇంతలా అభివృద్ధి చెందిదని చెప్పారు. సిద్దిపేట పట్టణ గణపతి కుంటలోని మట్టిని తరలించడంపై దర్యాప్తు చేయాలనీ పట్టణ కౌన్సిల్లర్లు మున్సిపల్ ఛైర్పర్సన్ ని కోరగా వెంటనే మున్సిపల్ కమిషనర్ ని దర్యాప్తు చేసి నివేదిక అందించాలని సూచించారు. రానున్న వినాయక చవితి మరియు బతుకమ్మ పండుగలు సందర్భంగా పట్టణ 6 మరియు 7 వ వార్డు ప్రజల ప్రక్షాన గణపతి కుంటకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలనీ ఆయా వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్పర్సన్ ని కోరారు. పట్టణంలోని అన్ని చెరువులు, కుంటలను అధికారులు పర్యవేక్షించి అవసరమగు చోట మెట్ల మార్గం నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ పాలకవర్గం సభ్యులు, కో అప్షన్ సభ్యులు,మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆశీర్వాదంతో... జనహితకు అడుగులు

- చిల్కూర్ బాలాజిని దర్శించుకొని పరిగి వెళ్లిన మీనాక్షి నటరాజన్
- హిమాయత్ నగర్లో ఎమ్మెల్యే, చేవెళ్లలో స్వాగతం పలికిన ఇంచార్జ్

**చట్టం, చేవెళ్ల:** వికారాబాద్ జిల్లా పరిగిలో ప్రారంభం కానున్న జనహిత పాదయాత్రలో పాల్గొనేందుకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ బయలుదేరారు. ఈ నేపథ్యంలో గురువారం ఆమెకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ లో ఘన స్వాగతం పలికారు. అయితే టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ వ్యవహారాలు, ఐటీ, పరిశ్రమల శాక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ చల్లా నర్సింహా రెడ్డికి చేవెళ్ల మున్సిపాలిటీలోని షాబాద్ చౌరాస్తా వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పామెన భీమ్ భరత్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ స్వాగతం చెప్పారు. మొయినాబాద్ చేవెళ్ళ మున్సిపాలిటీలలో ప్రత్యేక వాహనంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ములుకనూరు మహిళా సహకార పాల సంఘం (డెయిరీ), ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంను హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాల డియిరీ ని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారంభించారు. ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్ట్లకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని గురించిన వివరాలను జిఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగాములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుంటారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతాదారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు వాటి వివరాలను తెలియజేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.





## అసెంబ్లీ స్పీకర్‌ని కలిసిన ఎమ్మెల్యే

**చట్టం న్యూస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు గురువారం హైదరాబాద్లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల బొకేను అందచేశారు. అనంతరం జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలపై స్పీకర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ దృష్టికి తీసుకుపోయారు. వారితో పాటు మాజీ రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్ కూడా ఉన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
శుక్రవారం
1.08.2025


# డాక్టర్ అర్జున్ రెడ్డితో పాటు అతనికి సహకరించిన డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ను సీజ్ చేయాలి
- లంబాడి హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు బీమా నాయక్



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** ఈరోజు కలెక్టర్ సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన తర్వాత లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ లో హీరోలు మండలం బిలియా తండా గ్రామపంచాయతీ పరిధిలో బోడ తండా కు చెందిన బోడ పద్మ భర్త కుమార్ హెల్త్ చెకప్ నిమిత్తం డాక్టర్ అర్జున్ రెడ్డి వద్దకు రాగా డాక్టర్ అర్జున్ రెడ్డి ఇదే అదును గా భావించి అక్రమ సంపాదన ధ్యేయంగా చేసుకొని 9 నెలలు గడవక ముందే గర్భిణీ మహిళను ఆపరేషన్ చేయాలని నమ్మించి ఈనెల 27వ తారీఖున సాయంత్రం 6 గంటలకు ఆపరేషన్ చేస్తే బోడ పద్మ ఇద్దరు ఆడ శిశువులకు జన్మనిచ్చింది. ఆ తర్వాత ఆపరేషన్ వికటించడంతో, వైద్యం సరిగ్గా అందక 28వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో బోడ పద్మ చనిపోవడం జరిగింది. ఈ విషయం బయటకు రాకుండా అత్యవసర వైద్యం నిమిత్తం ఖమ్మం తీసుకెళ్లాలని పద్మ బంధువులను నమ్మించగా తీరా వెళ్లి చూసేసరికి పద్మ విగత జీవి గా పడి ఉంది. ఈ విషయాన్ని పద్మ బంధువులు ప్రజాసంఘాలు, కుల సంఘాల నాయకులను పిలిపించి గతంలో పద్మకు ఒక అమ్మాయి ఉన్నందున ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కుల సంఘాల నాయకులు మానవతా దృక్పథంతో శాంతియుత మార్గంలో బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని నిరసన తెలియజేస్తుండగానే డాక్టర్ డాక్టర్ అర్జున్ రెడ్డి తన తోటి డాక్టర్లు అయిన జన్నపు రెడ్డి ప్రమోద్ రెడ్డి, పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ అనిల్ గుప్తా, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ రూప్ లాల్ తోపాటు ఇతర డాక్టర్లను తన హాస్పిటల్లో పిలిపించి దాదాపు గంట సేపు సమాలోచనలు చేసుకున్నారు. అనంతరం బాధితుల కుటుంబం తరపున పెద్ద మనసులతో పాటు కుల సంఘాల ప్రతినిధిగా భీమా నాయక్ ను చర్చల నిమిత్తం స్థానిక ఇన్స్పెక్టర్ సీఐ మరియు ఎస్ఐల అనుమతితో హాస్పిటల్లో వెళ్లడం పిలిపించారు. చర్చల్లో భాగంగా మృతదేహాన్ని పోస్టుమార్టం చేపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరగా డాక్టర్ అర్జున్ రెడ్డి తన వల్ల తప్పు జరిగిందని అందువల్ల ఐదు లక్షల 50 వేల రూపాయలు నష్టపరిహారంగా ఇస్తానని ఒప్పుకున్నారు. అందులో దహన సంస్కారాల కోసం ఒక లక్ష రూపాయలు ఇచ్చి మాయమాటలు చెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం చేపించకుండానే దహన సంస్కారాల కై ఇంటికి తరలించారు. ఈ విధంగా బోడ పద్మ మృతికి కారణమైన డాక్టర్ అర్జున్ రెడ్డి తో పాటు అతనికి సహకరించిన డాక్టర్ల అందరిపై సమగ్ర విచారణ జరిపించి, సీసీ ఫుటేజ్ లను సమగ్రంగా పరిశీలించి పై వారందరిపై క్రిమినల్ మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సుమోటో గా కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా సరైన వైద్య సదుపాయాలు లేని, పార్కింగ్ సౌకర్యం లేని, ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించని, దాదాపుగా 70 ఏళ్ళు పైబడిన డాక్టర్ అర్జున్ రెడ్డి హాస్పిటల్ అయిన శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ను వెంటనే సీజ్ చేయాలని కోరారు. పెద్దమనుషుల సమక్షంలో, పట్టణ పోలీసు యంత్రాంగం ముందు తన తప్పును అంగీకరించి నష్ట పరిహారం చెల్లించిన పిదప కుల సంఘాల నాయకులపై మోసపూరితమైన, అక్రమ కేసులు నమోదు చేపించాడు. ఈ వ్యవహారంలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ దృష్టికి, రాష్ట్ర డిజిపి దృష్టికి, రాష్ట్ర హెల్త్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ అర్జున్ రెడ్డి తో పాటు అతనికి సహకరించిన డాక్టర్ ల పై హాస్పిటల్ యాజమాన్యం అందరిపై క్రిమినల్ మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేపించేంతవరకు మరియు శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ను సీజ్ చేపించేంతవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బానోత్ రాందాస్ నాయక్ శంకర్ నాయక్ వీరన్న నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ చేసిన ఎస్సై మహ్మద్ గౌస్‌కు సత్కారం




**చట్టం కొల్చారం :** సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించిన ఎస్సై మహ్మద్ గౌస్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వీరికి ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌస్‌ను పూలమాల, శాలువాతో సత్కరించి, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఎలాంటి నెగటివ్ రిమార్కులు లేకుండా 42 ఏళ్ల సర్వీసును పూర్తి చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. 1983లో ఉమ్మడి మెదక్ జిల్లాలో కానిస్టేబుల్‌గా చేరిన గౌస్, 2014లో ఎస్సైగా పదోన్నతి పొందారు. వివిధ పోలీస్ స్టేషన్లలో SHOగా బాధ్యతలు నిర్వహించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవలందించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబంతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలనే ఆకాంక్షను ఎస్పీ వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తమ సేవా పథకాల కింద గౌస్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, మెదక్, తూప్రాన్, సైబర్ క్రైమ్, ఏఆర్ డివిజన్ల డీఎస్పీలు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. చివరగా కరతాల ధ్వనులతో గౌస్‌కు వీడ్కోలు తెలిపారు.

## చించోలి.బి శివారులో జిల్లా కోర్టు భవనానికి భూమి కేటాయింపు



**చట్టం, సారంగాపూర్ :** జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. సారంగాపూర్ మండలంలోని చించోలి.బి గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు. గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ, న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, ఆర్డీఓ రత్నాకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఇతర న్యాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన జర్నలిజానికి కొత్త ఊపిరి



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** గిరిజన జర్నలిస్టుల భవిష్యత్‌కు దిక్సూచిగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (TWJA) ద్వితీయ మహాసభ నిలవాలని దేసి రామ్ నాయక్ ఆకాంక్షించారు. గురువారం మహబూబాబాద్‌లో జరిగిన TWJA ద్వితీయ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఎక్కడ కలం ఉండునో, అక్కడ క్రాంతి ఉండును" అన్న సామెత అక్షర సత్యమని, అటువంటి కలం గిరిజన జర్నలిస్టుల చేతిలో ఉంటే, అది వారి ఉమ్మడి ఆశయాలకు బలాన్నిస్తుందని దేసి రామ్ నాయక్ అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి జర్నలిజం ఒక బలమైన సాధనమని ఆయన నొక్కి చెప్పారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయం. ఈ మహాసభ గిరిజన జర్నలిస్టులకు సరికొత్త స్ఫూర్తినిచ్చి, వారి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి దోహదపడాలని దేసి రామ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో TWJA మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ ఆహ్వాన కమిటీ కన్వీనర్ బానోతు లక్ష్మణ్ నాయక్, గూగులోత్ శ్రీనివాస్ నాయక్, చందులాల్, భూక్య నాయక్, శాంతి కుమార్, తేజావత్ శ్రీను వంటి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గాంజా గస్తీకి సిద్ధమైన పోలీసు జిల్లా పోలీసులు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీసు అక్కలుగా పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, మిషన్ గంజా గస్తీ కింద బలమైన సందేశాన్ని ఇచ్చారు. గత ఆరు నెలలుగా కేజీబీవీ పాఠశాలల్లో పోలీసు అక్కలు నేరుగా పిల్లల చెంతకు వెళ్ళి, నెలలో ఒకరోజు వారితో గడిపి విద్యార్థుల సాధక బాధకాలను తెలుసుకుంటూ, పిల్లలతో మమేకమై, ఆనందంగా, ఉత్సాహంగా సమయం గడుపుతూ, వారితో కలసి భోజనం చేసి, విద్యార్థుల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పోలీసు అక్కలు తమ పాత్రను నిబద్ధతతో నిర్వహిస్తారు. అదే నిబద్ధతతో "పోలీస్ అక్కలు తమ స్టేషన్ పరిధిలో, గంజాయి సంబంధిత కార్యకలాపాలను నిర్మూలించడంలో చురుకుగా పాల్గొనాలి". మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసు అక్కలు ముఖ్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, యువతను చైతన్య పరచాలని సూచించారు. "పోలీసు అక్క విధులను ఎలా అయితే నిబద్ధతతో నిర్వహిస్తున్నారో అదే విధంగా మిషన్ గంజా గస్తీ కూడా మహిళా అధికారుల దైనందిన పోలీసింగ్‌లో భాగంగా మారాలి" అని స్పష్టం చేశారు. సమీక్ష అనంతరం గంజా గస్తీ ప్రచారంలో పాల్గొననున్న పోలీస్ అక్కలకు బ్యాడ్జిలు, బ్యాగులు, టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల వివిధ పోలీస్ స్టేషన్లో పోలీసు యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రేణులు




**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణంలోని గురువారం పివిఆర్ గార్డెన్స్ లో జరిగిన వెటర్నరీ అధికారి ఎస్సీ, ఏహెచ్ కోహీర్ మాచిరెడ్డిపల్లి, పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ రామ లింగారెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్, న్యాలకల్ మండల అధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్ అలీ, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్ పాటిల్, మాజీ జడ్పీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజామియా, షౌకత్, ముబీన్, గౌస్, జనార్దన్, మోతిరాం, రాములు నేత, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు అందజేత



**చట్టం, బూర్గంపహాడ్ :** భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం ఐ టి సి మరియు రోటరీ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను మొరంపల్లి బంజర పీహెచ్సీ నందు సుమారు 15 కిట్లు మరియు బూర్గంపాడు సిహెచ్సి నందు సుమారు 15 కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని పుట్టే పిల్లలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని వారికి పది రకాల పౌష్టికాహారాన్ని అందజేశామని, గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోప సమస్యలు ఉండకూడదని పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వారి ఆరోగ్యం, పుట్టబోయే పిల్లల ఆరోగ్య రీత్యా తగిన జాగ్రత్తలు డాక్టర్ల సలహా మేరకు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి సీనియర్ మేనేజర్స్ చెంగల్ రావు, చాంద్ పాషా, డిపి రాయ్ తెలియజేశారు.

## పొన్నాల బాలయ్యకు సినారే సాహిత్య పురస్కారం

**చట్టం సిద్దిపేట , ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత పొన్నాల బాలయ్య ను మహాకవి డాక్టర్ సినారె సాహిత్య పురస్కారం వరించింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మహాకవి సినారె కళాపీఠం పద్మభూషణ్ , జ్ఞానపీఠ అవార్డు గ్రహీత మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి పేరిట సాహిత్య పురస్కారాలు అందిస్తున్నది. 94వ జయంతి సందర్భంగా 2025 సంవత్సరానికి గాను ఈ పురస్కారాన్ని ప్రకటించారు. హైదరాబాదులో ఆగస్టు 3న జరిగే ప్రత్యేక ఉత్సవంలో పొన్నాల బాలయ్యకు ఈ అవార్డును అందించనున్నారు. తెలంగాణ దగాపడ్డ బతుకులు , తెలంగాణ మాండలికాలు ఆయన సాహిత్యంలో జీవం పోసుకుంటాయి. బాలయ్య జీవన నేపథ్యం , చుట్టూ ఉన్న అమానవీయ పరిస్థితులు ఆయన కవిత్వాన్ని నిలబెట్టాయి. సిద్దిపేట జిల్లా కొహెడ మండలం ఆరెపల్లి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబం లో జన్మించిన పొన్నాల బాలయ్య కోహెడ మండలం లో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించారు. సిద్దిపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదివారు.. చిన్న తనం నుండే సమాజం పై ఒక స్పష్టమైన అవగాహన తో సామాజిక ఉద్యమాల్లో భాగస్వామి అయ్యారు.. కుల వివక్ష.. సమాజం లోని అన్నిరకాల వివక్షలకు.. అణిచివేతలకు, అసమానతలకు వ్యతిరేకంగా గళం విప్పారు.. ఆ చైతన్యంతోనే సాహిత్య సృజన ప్రారంభించారు.. వచన కవిత్వం లో తనకంటూ ప్రత్యేకమైన భాషను.. శైలిని అలవర్చుకొని అనేక అంశాలపై కవిత్వం వెలువరించారు.



**అక్షర జ్వాలకు ఎన్నో అవార్డులు**

తెలంగాణ సాహిత్య చరిత్రలో అక్షర జ్వాలలను రగిలించిన పొన్నాల బాలయ్య న్యూఢిల్లీ భారతీయ దళిత సాహిత్య అకాడమీ అంబేద్కర్ ఫెలోషిప్ ను అందుకున్నారు. 2010లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. ఆయనను తెలంగాణ ఆత్మ బంధు అవార్డు వరించింది .దండెడ కవితా సంపుటికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం ప్రదానం చేసింది. ఆయన రాసిన లంద నవల తెలంగాణ సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నది.

## నారిశక్తి కార్యక్రమంపై జిల్లా ఎస్పీ మాట మంతి

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నారిశక్తి కార్యక్రమం పై పోలీసు అక్కలతో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సమీక్ష సమావేశం నిర్వహించారు. సాధక బాధకాలను చర్చించారు. ప్రతి బుధవారం నిర్వహించబడుతున్న నారిశక్తి కార్యక్రమం లో భాగంగా, గురువారం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పోలీసు అక్కలతో ముఖాముఖి నిర్వహించి ఈ కార్యక్రమాన్ని మరింత ప్రభావశీలంగా చేయడానికి కార్యాచరణ రూపొందించారు. నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు ప్రతి బుధవారం పెట్రోలింగ్ మరియు 100 కాల్స్ నిర్వహించడం నిర్మల్ జిల్లాలో గత ఆరు నెలలుగా తెలిసిందే!! పోలీసు అక్కలు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ అనుభవాలు, విజయాలను పంచుకున్నారు ,ఈ కార్యక్రమం వారిని ఎంతగానో ప్రభావం కలిగించింది అని డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, మహిళ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. కుటుంబాన్ని మరియు ఉద్యోగ బాధ్యతల్ని సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. పోలీసు అక్క, నారీ శక్తి అనేవి ఎప్పటికీ కొనసాగాలి.



ఇవి ఉద్యోగ సంతృప్తిని అందించడమే కాక, పోలీస్ వ్యవస్థలో మహిళల పాత్రను బలోపేతం చేస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారి శక్తి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళ పోలీసులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నారి శక్తి ద్వారా మేము ఎంతో నేర్చుకున్నామని భయం అనేది మా ద్వారా ఈ కార్యక్రమంతో విడిపోయిందని ఇలాంటి కార్యక్రమాలు చాలా సంతోషకరంగా ఉండడం వలన మేము సంతోషం వ్యక్తం చేస్తున్నామని తమ అభిప్రాయంలో ఒక్కొక్కరు సందేశంలో తెలిపారు.

## ఆగస్టు 2న ఛలో ఇందిరా పార్క్
## బీసీల మహా ధర్నాను విజయవంతం చేయండి



**చట్టం, నిజామాబాద్:** బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 2న ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని మాదాసు స్వామి యాదవ్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గొల్ల కురుమలకు వారి కులవృత్తులకు సంబంధించి ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తానని హామీ ఇచ్చిందని, అయితే ఆ పథకం ఎక్కడా అమలు కావడం లేదని ఆయన వాపోయారు. అంతేకాకుండా, సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌లో సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ₹20,000 కోట్లు బీసీలకు కేటాయిస్తామని వాగ్దానం చేశారని, కానీ ఇప్పటివరకు దాన్ని అమలు పరచలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎంబీసీకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లపై కాంగ్రెస్ తీరుపై విమర్శలు అనంతరామన్ కమిషన్ ప్రకారం కుల వృత్తి, చేతి వృత్తి, సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గీకరణ జరిగినప్పుడు మతపరమైన వర్గీకరణ జరగలేదని మాదాసు స్వామి యాదవ్ గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు బీసీ రిజర్వేషన్లలో ముస్లిం మైనారిటీ సోదరులకు మతపరమైన రిజర్వేషన్ బీసీ కోటాలో చూపించడం కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. మా బీసీ సోదరులు అన్ని గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారు అని ఆయన హెచ్చరించారు. అందుకే రేపు ఆగస్టు 2న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా బీసీ ధర్నాకు బీసీ యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లను కాపాడుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస్టర్ శంకర్, బీజేపీ అర్బన్ అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు సురేష్, ఓబీసీ ఐటీ సెల్ కన్వీనర్ రాజకుమార్, ఫాందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పై రికార్డుల పరిశీలించిన సబ్ కలెక్టర్

**చట్టం నసురుల్లాబాద్ :** భూ భారతి రెవెన్యూ సదస్సు అప్లికేషన్లపై కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఎమ్మార్వో కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ఎప్పటికప్పుడు మార్కింగ్ బేస్మెట్ అయినా రికార్డులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో సువర్ణ, ఎంపీడీవో డిప్యూటీ ఎమ్మార్వో, గ్రామపంచాయతీ సెక్రటరీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో గురువారం లబ్ధి దారులకు నూతన రేషన్ కార్డులను ముదోల్ ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్ పంపిణీ చేశారు. నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం పట్ల అర్హులైన లబ్ధిదారులు నూతన రేషన్ కార్డులు వచ్చినవారు ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు బాసర మండల కేంద్రంలో నూతనంగా 584 లబ్ధి దారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్, ఎం ఆర్ ఓ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్, ఇతర అధికారులు బిజెపి కాంగ్రెస్ సంజీవరావు దేశముఖ్, రమేష్, మాజీ సర్పంచ్ సతీష్‌రావు, బిజెపి మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్, సిహెచ్ సాయినాథ్, మండలానికి చెందిన ఆయ గ్రామస్తులు తదితరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాస్



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** గూడూరు మండలంలోని అప్పరాజుపల్లి, గోవిందాపురం గ్రామలలో వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాస్, గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మలిక్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మొదటగా గ్రామంలోని ఎరువుల గోదాములను తనిఖి చేసి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు ప్రతి సెంటర్ కు సరిపడ యూరియా వస్తుందని యరియాను ఎవరు కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. అనంతరం వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వరి నాటు పెట్టిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు కాలిబాటను తీయడం వలన గాలి వెలుతురు బాగా ప్రసరించడంతో పాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు అని అదే విధంగా రైతులు ఎరువులు మరియు పురుగుమందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది నీటి ముంపునకు గురైన పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఆశించుటకు అనుకూలం ఈ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగునీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్ననిద్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్లీ నీరు అందించాలి అన్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం మలక దశ నుండి కంకి ఏర్పడే దశలో ఉన్నది మొక్కజొన్న షాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి వీటిని వెంటనే తీసివేయాలి లేనట్లయితే మొక్కలు పసుపు వర్ణంలోకి మారుతాయి కత్తెర పురుగు నివారణకు విత్తిన 14 రోజులకు వేప కషాయాన్ని ముందు నివారణ చర్యలలో భాగంగా వేప నూనెను పిచికారి చేయాలి అని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్, రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లాలోని తానూర్ మండల కేంద్రంలో గురువారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదని, ప్రతి అర్హునికి ఉచితంగా ఆహార భద్రత కల్పించే విధంగా పని జరుగుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు తన రేషన్ కార్డును సురక్షితంగా భద్రపర్చుకోవాలని, ఇది అన్ని ప్రభుత్వ పథకాలకూ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే మండలంలోని ఝరి మరియు మహాలింగి వంతెనల పరిస్థితి దృష్టిలోకి తీసుకొని సంబంధిత శాఖాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణం పూర్తయితే ప్రజలకు రాకపోకల లో ఇబ్బందులు తీరుతాయని చెప్పారు. మండల కేంద్రంలోని ఆరు ఎకరాల్లో ఉన్న ప్లాట్లను అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని రూ.16 లక్షల నిధులతో కూడిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటానని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్ మాజీ సర్పంచ్ సతీష్ రావ్ రాజేశ్వర్ విశ్వనాథ్ పటేల్ కొందూరి ప్రతాపరావు సాయినాథ్ బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## ఝరి వంతెన నిర్మాణాన్ని తక్షణం ప్రారంభించండి



**చట్టం, తానూర్:** నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి వంతెన నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మండలంలోని నూతన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కోరారు. తానూర్ లో రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమం లో కలెక్టర్ దృష్టికి సమస్య ను తీసుకువచ్చారు. వంతెన నిర్మాణానికి 90లక్షల రూపాయల నిధులు ఖర్చు అవుతాయని అధికారులు ఎస్టిమేట్ తయారు చేశారన్నారు. పంచాయిత్ రాజ్ మంత్రి సీతక్క దృష్టికి రెండు రోజుల్లో సమస్యను తీసుకెళ్తానన్నారు. భారీ వర్షాలు కురుస్తే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దశాబ్దాల కాలంగా సమస్య ను గత పాలకులు పట్టించుకోలేదన్నారు.. ఇప్పటికైనా మీరు స్పందించి ఉన్నతాధికారులతో నిధులు ఉన్న పనులు త్వరితగతిన చేపట్టేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు ఉన్నతాధికారులకు వేదికపైనే ప్రజల ముందు తెలిపారు స్పందించిన జిల్లా కలెక్టర్ వంతెన నిర్మాణ పనులను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అన్ని శాఖల అధికారుల ఇంద్రగంతోపాటు ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పా ల్గొన్నారు.

## ముధోల్ నియోజకవర్గంలో దేవాలయలకు పెద్ద పీట



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధో నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముధోల్ శాసనసభ్యులు చొరవతో ఆలయాలకు నిధులు మంజూరు. నియోజవర్గంలో పలు దేవాలయ నిర్మాణాలకు సిజిఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలియజేశారు. కుబీర్ మండలంలోని పార్డి k గ్రామ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి మంజూరు 30 లక్షలు లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామ రామాలయనికి మంజూరు 50లక్షలు కుంటాల మండలంలోని లింభా B గ్రామ శివాలయ టెంపుల్ మంజూరు 12 లక్షలు, తానూర్ మండలంలోని మొగ్లి గ్రామ శ్రీకృష్ణ మందిరానికి మంజూరు 40 లక్షలు టెండర్ మాలింగి గ్రామంలో మహలక్ష్మి అయలానికి మంజూరు 30 లక్షలు తానూర్ మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ ఆలయనికి మంజూరు 30 లక్షలు టెండర్ బైంసా మండలంలోని కుంసర గ్రామంలో మంజూరు 12 లక్షలు, టెండర్ల మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయాలకు నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు.

# ఫిరాయింపుల రాజకీయాలకు!! చావు దెబ్బ ప్రజాస్వామ్యానికి సరికొత్త దారి!

- **సుప్రీంకోర్టు తీర్పు..పునరుజ్జీవనానికి ఒక ముందడుగు**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో, శాసనసభ సభ్యుల బాధ్యతలు, వారి నైతిక విలువలు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఈ నేపథ్యంలో 10 మంది ఎమ్మెల్యేల అనర్హత కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుంది. స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించడం, పార్టీ ఫిరాయింపుల పిటిషన్లను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరికాదని స్పష్టం చేయడం దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాంది పలుకుతుంది. ఈ తీర్పు కేవలం ఒక నిర్దిష్ట కేసు పరిష్కారానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ప్రజాప్రతినిధుల ప్రవర్తనను, ఫిరాయింపుల నిరోధక చట్టం అమలును గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

**ఫిరాయింపుల మహమ్మారి...**
**ప్రజాస్వామ్యానికి పెను సవాలు**

భారత రాజకీయాల్లో ఫిరాయింపులు ఒక ప్రధాన సమస్యగా మారాయి. పార్టీలు మారడం, అవిశ్వాస తీర్మానాల సమయంలో పార్టీ విధించిన విప్‌ను ధిక్కరించడం వంటివి ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను సవాళ్లు విసురుతున్నాయి. 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టం (పదో షెడ్యూల్), ప్రజాప్రతినిధుల నైతికతను, పార్టీల స్థిరత్వాన్ని కాపాడాలనే లక్ష్యంతో రూపొందించబడింది. అయితే, ఈ చట్టం అమలులో అనేక లోపాలు, జాప్యాలు ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయలేకపోయాయి. చాలా సందర్భాల్లో, అనర్హత పిటిషన్లపై స్పీకర్లు సంవత్సరాల తరబడి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో ఉంచడం, తద్వారా ఫిరాయించిన ఎమ్మెల్యేలు పదవుల్లో కొనసాగడం చూస్తూనే ఉన్నాం. ఇది ప్రజా తీర్పును అపహాస్యం చేయడమే కాకుండా, రాజకీయ అస్థిరతకు, అనైతికతకు దారితీసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పు ఈ జాప్యాన్ని తీవ్రంగా తప్పుబట్టడం ద్వారా, స్పీకర్లకు ఒక స్పష్టమైన సందేశాన్ని పంపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా వ్యవహరించాలని ఆదేశించడం చారిత్రాత్మకమైనది. ఇది స్పీకర్ల విచక్షణాధికారాన్ని తగ్గించి, వారికి మరింత జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది.

**స్పీకర్ పాత్ర.. రాజ్యాంగ బద్ధత వర్సెస్ రాజకీయ ప్రయోజనాలు**

ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం, ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునే అధికారం ఆయా రాష్ట్రాల శాసన సభ స్పీకర్‌కు ఉంటుంది. అయితే, చాలా సందర్భాల్లో స్పీకర్లు రాజకీయ పార్టీలకు చెందిన వారే కావడంతో, వారి నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలతో ముడిపడి ఉంటాయనే విమర్శలు ఉన్నాయి. పాలక పక్షానికి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా స్పీకర్లు వ్యవహరిస్తున్నారని, అందుకే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని అనేక సంఘటనలు నిరూపించాయి. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ఈ కీలక అంశాన్ని స్పృశించాయి. "ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాతే స్పీకర్ నోటీసులు ఇచ్చారని" కోర్టు పేర్కొనడం, ఈ కేసులో స్పీకర్ వ్యవహరించిన తీరుపై పరోక్షంగా అసంతృప్తిని వ్యక్తం చేయడమే. స్పీకర్ పదవికి రాజ్యాంగపరమైన గౌరవం, నిష్పాక్షికత అవసరం. కానీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నిష్పాక్షికత ప్రశ్నార్థకంగా మారుతోంది. సుప్రీంకోర్టు తీర్పు స్పీకర్లకు వారి రాజ్యాంగ బాధ్యతలను గుర్తుచేసి, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఇది స్పీకర్ పదవికి నిజమైన గౌరవాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది.



**పార్లమెంట్‌కు సుప్రీంకోర్టు సూచన..**
**శాసన సంస్కరణల ఆవశ్యకత**

"పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని" సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడటం, ఈ సమస్య మూలాలకు వెళ్లాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులు, సందిగ్ధతలను తొలగించి, మరింత పటిష్టమైన, సమర్థవంతమైన చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. స్పీకర్ నిర్ణయాలపై జాప్యాన్ని నివారించడానికి, ఫిరాయింపులను మరింత సమర్థవంతంగా నిరోధించడానికి చట్టంలో స్పష్టమైన నిబంధనలు ఉండాలి. ఒకవేళ, అనర్హతపై స్పీకర్ తీసుకున్న నిర్ణయం న్యాయ సమీక్ష పరిధిలోకి రావాలా వద్దా అనే అంశంపై గతంలోనూ చర్చలు జరిగాయి. కిహోతో హోలోహాన్ కేసులో సుప్రీంకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని న్యాయ సమీక్ష పరిధిలోకి తీసుకొచ్చినప్పటికీ, న్యాయస్థానాలు నేరుగా జోక్యం చేసుకోకుండా, స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో విపరీతమైన జాప్యం జరిగితేనే జోక్యం చేసుకునే పరిమితులను నిర్ధారించింది. ఇప్పుడు, సుప్రీంకోర్టు నిర్దిష్ట గడువు విధించడం ద్వారా, ఈ జాప్యాన్ని నివారించడానికి ఒక బలమైన అడుగు వేసింది. ఫిరాయింపు నిరోధక చట్టం అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడిచినా, దాని అసలు లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరడం లేదనే వాదనకు ఈ తీర్పు బలం చేకూర్చింది.

**ప్రజాస్వామ్య విలువలకు రక్షణ..**
**ఓటరు సార్వభౌమాధికారం**

ప్రజాస్వామ్యంలో, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. ఒక పార్టీ టిక్కెట్‌పై గెలిచి, తర్వాత పదవులు, ప్రయోజనాల కోసం మరో పార్టీలోకి ఫిరాయించడం ప్రజా తీర్పును ధిక్కరించడమే. ఇది ఓటర్ల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది, రాజకీయ వ్యవస్థపై అపనమ్మకాన్ని పెంచుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు ఈ విధమైన అనైతిక రాజకీయాలకు అడ్డుకట్ట వేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి గణనీయంగా దోహదపడుతుంది. ఈ తీర్పు రాజకీయ పార్టీలకు, ఎమ్మెల్యేలకు ఒక స్పష్టమైన హెచ్చరిక. "విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే, స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని" సుప్రీంకోర్టు స్పష్టం చేయడం, ఫిరాయింపుదారుల వ్యూహాలకు చెక్ పెడుతుంది. ఇకపై, అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం ద్వారా పదవులను అనుభవించాలనే ఆలోచనలకు అడ్డుకట్ట పడుతుంది. ఇది పార్టీ క్రమశిక్షణను పెంచి, ఎమ్మెల్యేలు తమ పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు మరింత జవాబుదారీగా ఉండేలా చేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పు భారత ప్రజాస్వామ్యానికి ఒక శుభ పరిణామం. ఇది ఫిరాయింపుల నిరోధక చట్టం అమలును బలోపేతం చేస్తుంది, ప్రజాప్రతినిధులలో జవాబుదారీతనాన్ని పెంచుతుంది, రాజకీయ వ్యవస్థలో నైతికతను పునరుద్ధరిస్తుంది. అయితే, ఈ తీర్పు కేవలం ఒక ప్రారంభం మాత్రమే. పార్టీ ఫిరాయింపుల మహమ్మారిని పూర్తిగా అంతం చేయడానికి, పార్లమెంట్ మరింత పటిష్టమైన, సకాలంలో పనిచేసే చట్టాన్ని రూపొందించడం తక్షణావసరం.



**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## పెళ్లి కుదరలేదని యువకుడి ఆత్మహత్య



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని మొలంగూరు గ్రామంలో విషాదం నెలకొంది. పెళ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపానికి గురైన గూళ్ల శ్రీకాంత్ (25) అనే యువకుడు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీకాంత్ పురుగుల మందు తాగిన వెంటనే కుటుంబ సభ్యులు అతడిని జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం శ్రీకాంత్ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ ఘటనపై మృతుడి తండ్రి గూళ్ళ శ్రీనివాస్ కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు, దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే




**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్లపట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉన్న సమయంలో విద్యార్థులను హైదరాబాద్ లో గల టీహబ్,విహబ్ సందర్శనకు తీసుకెళ్లామని ఈసారి కూడా హైదరాబాద్ టిహబ్ విసిట్ కు మెట్ పల్లి కోరుట్ల డిగ్రీ కాలేజ్ ల నుండి వందమంది విద్యార్థులను సందర్శన కోసం తీసుకు వెళ్తున్నామని ఈరోజు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు బస్ ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే కు వివరించగా జగిత్యాల ఆర్‌ఎంతో మాట్లాడి అక్కడ బస్సు ఆపి విద్యార్థులకు సహకరించాలని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో చిన్నచిన్న మొక్కలు చెట్లుఉండగా వాటిని తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ తో మాట్లాడరు. కళాశాల ప్రాంగణంలో మద్యం సేవిస్తున్నారని విద్యార్థులు తెలియజేయగా కోరుట్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం సెట్లూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు గురువారము నాడు డెలికేట్ విఠల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే రేషన్ కార్డుల పంపిణీ చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునితో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్. మాజీ ఎంపీటీసీ తేజ రావు. సీనియర్ నాయకుడు శంకర్రావు పాటిల్, నాగనాథ్ పటేల్. సయ్యద్ యాదుల్ గ్రామ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ భీమా చేసుకోండి ధీమాగా ఉండండి



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజలు భీమా చేసుకుని ధీమాగా ఉండాలని మొగుళ్లపల్లి ఎస్ బి ఐ బ్యాంకు బ్యాంకు మేనేజర్ నవీన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి ఎస్ బి ఐ బ్యాంకు ఆధ్వర్యంలో అంకుశపూర్ గ్రామమంలో జన సురక్ష పథకాలపై ఎస్ బి ఐ బ్యాంకు సేవలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. బ్యాంకు మేనేజర్ నవీన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు బ్యాంకులో అకౌంట్ కలిగి ఉండాలి అని జీరో అకౌంట్ (పీఎంజేడీవై) గురించి వివరించారు. అలానే భీమా చేసుకోవాలి ధీమాగా ఉండాలి అని ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436/రూ,తో సహజ మరణం ద్వారా 2లక్షలు,ప్రధాన మంత్రి సురక్ష భీమా ద్వారా రూ.20 తో ప్రమాద వశత్తుగా మరణిస్తే రూ.2లక్షలు భీమా వస్తుంది అన్నారు, అటల్ పెన్షన్ యోజన లో 18 నుండి 40సంవత్సరాల చేరి వయసు తగిన ప్రీమియం చెల్లిస్తే 60సంవత్సరం నుండి 1000రూ నుండి రూ.5000 పెన్షన్ తీసుకోవచ్చు తెలియజేసారు. ఎస్ బి ఐ బ్యాంకు సేవలు వినియోగించువాలి క్రాప్ లోన్స్, మహిళ సంఘాల రుణాలు డిపాజిట్, గోల్డ్ లోన్స్,డైరీఫ్రామ్, కోళ్ల ఫ్రామ్, గొర్రెలు పెంపకం, ట్రాక్టర్, హార్వెస్టర్ మొదలగు రుణాలు గురించి వివరించారు. బ్యాంకు లోను,తీసుకున్నవారు సకాలం లో వడ్డీ చెల్లించి వారి యొక్క క్రెడిట్ స్కోర్ కాపాడుకోవాలని సూచించారు.సైబర్ నేరాలపై ఖాతా దారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించి తమ ఖాతాను భద్రంగా కాపాడుకోవాలి అన్నారు. ముఖ్య అతిధులు గా ఎల్డిఎంఏ తిరుపతి భూపాలపల్లి, బ్యాంకు మేనేజర్ నవీన్సి ఎఫ్ ఎల్,కౌన్సిలర్స్. బుర్ర సాగర్ కె రామకృష్ణ,మౌనిక మరియు రైతులు,యువకులు, మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలైట్ రైటర్స్ అసోసియేషన్‌కు నూతన మీడియా ఇంచార్జిగా ఎన్. శ్రీకాంత్

**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సాహిత్య అభివృద్ధికి కృషిచేస్తున్న ఎలైట్ రైటర్స్ అసోసియేషన్ ప్రచార విభాగం మీడియా ఇంచార్జిగా కరీంనగర్‌కు చెందిన సాహితీ ప్రియుడు ఎన్. శ్రీకాంత్ నియమితులైనట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. చిటికెన కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ కార్యక్రమాలకు ప్రజల్లో ప్రచారం కల్పించడంలో, సామాజిక మాధ్యమాల వేదికగా సంఘటితంగా అభిప్రాయాలను పంచుకోవడంలో శ్రీకాంత్ సేవలు ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏఐసిసి ఇంచార్జి, పిసిసి అధ్యక్షుడి పాదయాత్ర



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పివిఆర్ భవన్ లో గురువారం రోజు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కు కొనసాగింపుగా, 18 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజలకు మరింత చేరువుగా చేరి మెరుగు పరుచుకునేందుకు ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 2వ తేదీన అలూర్, గగ్గుపల్లి మీదుగా పాత బస్టాండ్ వరకు 10 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. తిరిగి మూడవ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పాత బస్టాండ్ లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందన్నారు. ఈ పాదయాత్రలో జిల్లాకు సంబంధించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, బాల్కొండ బాధ్యులు సునీల్ రెడ్డి, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని మండలాల అధ్యక్షులు, చైర్మన్లు, పెద్ద మొత్తంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పండిత్ పవన్, అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, మాజీ కౌన్సిలర్లు, ఆర్మూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, దొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్, మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మానుకోట ముఖ్య నాయకుల సమావేశం



**చట్టం మెదక్ ప్రతినిధి :** సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన మానుకోట జిల్లా కేంద్రంలోని కార్తిక్ హాస్పిటల్ లో సేవాలాల్ సేన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముక్య అతిథిగా డాక్టర్ నెహ్రూ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 16 కోట్ల పై చిలుకు జనాభా కలిగి బంజారాలు అందరూ కూడా ఒకే భాష, సంస్కృతి, సంప్రదాయాలు పాటిస్తున్నారని, బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే పండుగలలో తీజ్ పండుగ చాలా ముఖ్యమైనదని, ప్రతీ సంవత్సరం ఆగస్టు నెల మొదటి శుక్రవారము రోజు మొదలై ఘనంగా 10 వ రోజు కథావ్ జరుపుకుంటారు అని అన్నారు అదేవిధంగా గత పది సంవత్సరాలుగా సేవాలాల్ సేన ఆధ్యర్యంలో తీజ్ పండుగ ను ప్రభుత్వం గుర్తించి క్యాలెండర్ లో తేది ప్రకటించాలని పోరాటం జరుగుతోందని, కాబట్టి ప్రభుత్వం మా బంజారాల ఐక్యత, సాంప్రదాయం మరియు పండుగను గుర్తించి ఆ రోజును క్యాలెండర్ లో తేది ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి మాలోత్ సురేష్ నాయక్, డాక్టర్ వీరన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు భూక్య స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, మానుకోట మండల అధ్యక్షులు బోడ రమేష్‌నాయక్, చిన్న గుడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్‌నాయక్, బాబులావ్ జాదవ్, భూక్య సురేష్, రాజ్ కుమార్, స్వాతి నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ సమీక్షా సమావేశం

- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**
- **గ్రామీణ పారిశుద్ధ్యం పై కఠిన హెచ్చరిక**
- **మిషన్ భగీరథపై సమీక్ష – ప్రతి ఇంటికీ నీరు అందేలా చర్యలు**
- **ప్రజా సమస్యలపై సమగ్ర దృష్టి**
- **అధికారులతో ప్రత్యేకంగా చర్చించిన ఎమ్మెల్యే మదన్మోహన్**



**చట్టం, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో గురువారం ఎల్లారెడ్డి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మదన్మోహన్ వివిధ శాఖల అధికారులతో విస్తృతంగా చర్చ జరిపారు. అభివృద్ధి పథకాలు, వాటి అమలులో ఉన్న లోపాలు, వేగం, ప్రజల సమస్యలు అన్నీ ఒకేచోట చర్చకు వచ్చిన ఈ సమీక్షా వేదిక ప్రభుత్వ యంత్రాంగానికి స్పష్టమైన దిశను చూపిందని చెప్పవచ్చు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై కఠినమైన ఆదేశాలు చేశారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద ఇంటి కోసం ఎదురుచూస్తున్న అర్హులందరికీ వేగంగా ఇళ్లు మంజూరు చేయాలని, ఇప్పటికే ఉన్న నిర్మాణ పనులను ఆపకుండా నిరంతరాయంగా కొనసాగాలని ఇందిరమ్మని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతీ అర్హుడికి న్యాయం జరిగేలా, పథకం ప్రయోజనం నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని సూచించారు. పారిశుద్ధ్యంపై నిఘా పెంచాలని హితవు చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం తట్టుకోలేదని, ప్రతి గ్రామ పంచాయతీలో శుభ్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు, సెక్రటరీలతో చెప్పారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపే అంశంగా పారిశుద్ధ్యాన్ని చూస్తూ, ప్రతి గ్రామం పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ పథకం కింద గ్రామాలకు నీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చూసేందుకు, అవసరమైన వాటర్ వర్క్స్ మరమ్మతులు, ట్యాంకుల నిర్వహణ వంటి అంశాలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో గోపాల్



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం చిన్న దేవాడ గ్రామపంచాయతీ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఎంపీడీవో గోపాల్ పరిశీలించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్ వచ్చేసరికి ఒక లక్ష రూపాయలు వరకు ప్రభుత్వం డబ్బులు అకౌంట్ లో జమ చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. మండలంలో మొత్తం 662 ఇందిరమ్మ ఇళ్ల కోసం అప్లికేషన్స్ వస్తే ప్రభుత్వం 653 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇప్పటి వరకు 213 మంది ముందుకు వచ్చారని నిర్మిస్తున్న వారికి వెంట వెంటనే బిల్లు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మిగతా లబ్ధిదారులు వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులు ఎలాంటి సందేహం అక్కర్లేదని ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయలు వివిధ దశలో చెల్లిస్తుందని లబ్ధిదారులు ఆందోళన చెందవసరం లేదని తెలిపారు. ఇప్పటివరకు 103 బేస్మెంట్ లెవెల్ వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయల వరకు వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## వీధి కుక్కల సమస్యను తీర్చాలని మున్సిపల్ అధికారికి వినతి పత్రం



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కుక్కల బెడద వాటి సమస్య తీర్చాలని మున్సిపల్ అధికారికి భారతీయ జనతా పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ బిచ్కుందలో కుక్కలు గుంపులు గుంపులుగా పంచరిస్తున్నాయని వాహనదారులు పైన, ప్రజల పైన దాడికి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బస్టాండ్ నుండి కోర్టు వరకు రోడ్డుపై నిలబడి ద్విచక్ర వాహనదాలను వెంబడిస్తున్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులు కుక్కల బెడదను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జాదవ్ పండరి, ఎలక్షన్ ఇంచార్జ్ దన్నూరు విట్టల్, గణపతి మహరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్, గోపాల చారి, ఫష్కే ప్రకాష్, బుడాల గంగరాజ్, మొగులు గొండ బండారెంజల్ సాయిలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలం బాట




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గంలోనీ ఆలూరు మండలం దేగం గ్రామం ఎలక్ట్రిసిటీ సెక్షన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం రోజు పోలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. దేగం సెక్షన్‌లోని అర్హులైన వ్యవసాయ వినియోగదారులకు కెపాసిటర్లు పంపిణీ చేశారు. తద్వారా విద్యుత్ నాణ్యత మెరుగుపడుతుంది, సామర్థ్యం పెరుగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో దేగం సెక్షన్ అధికారులు, రాంపూర్ గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ మంజూరు చేసిన 2 లక్షల పనుల ప్రారంభానికి స్థలం పరిశీలించిన మండల అధికారులు



**చట్టం మద్నూర్:** బుధవారం మద్నూర్ మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పెద్ద ఎక్లారా వద్ద గల గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి 2 లక్షలు మంజూరు చేశారు. వాటికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాల మేరకు గురువారం మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, పంచాయతీ రాజ్ ఏఈఈ అరుణ్, విద్యుత్ శాఖ ఏఈ గోపి కృష్ణ ,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ మొహీముద్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు. హాస్టల్ మెస్ వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యార్థులకు నీటి కొరత రాకుండా బోర్ వెల్ ఏర్పాటు, హాస్టల్ భద్రత సిబ్బంది కొరకు రూమ్ నిర్మాణం చేయుట వంటి పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్ తెలిపారు.

## ప్రమాదానికి గురైన తోటి మిత్రునికి ఆర్థిక సహాయం



**చట్టం, ముధోల్ :** ప్రమాదానికి గురైన తోటి మిత్రునికి చిన్న నాటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఎడ్బిడ్ గ్రామానికి చెందిన గురు ప్రసాద్ యాదవ్ ఇటీవల ప్రమాదవశాత్తు వాహనం ఢీ కొనడంతో కుడి కాలుకు తీవ్రంగా గాయం కావడంతో గురువారం తోటి మిత్రులతో పాటు సంఘ సభ్యులు తమ సహాయాన్ని అందజేశారు. ముధోల్ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు డాక్టర్ కుమార్ వారితోపాటు సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ నగేష్ యాదవ్ సాయినాథ్ యాదవ్ తదితరులు వచ్చి గురు ప్రసాద్ యొక్క స్వగృహంలో పరామర్శించి ఆర్థిక సాయం రూ.10,000 రూపాయలను గురు ప్రసాద్ కు అందించారు. దీనితో యాదవ సంఘం ప్రతినిధులు అభినందనించడం జరిగినది. ఆర్థిక సాయం అందించిన వారిలో డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ డాక్టర్ కుమార్ యాదవ్ గ నాగేష్ సాయినాథ్ అంతకుముందు గురు ప్రసాద్ ను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. గురు ప్రసాద్ యాదవ్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ముధోల్ తాలూకా జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## మా తాత వారసత్వం భూమిని మాకు ఇప్పించండి..?




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో గురువారం రోజు బోధిగల ప్రశాంత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెర్కిట్ గ్రామంలో గల సర్వే నెంబర్ 202/3లో గల 5 గుంటల భూమి మాయొక్క తాత 1964సం నుండి 2025 వరకు మా అధీనంలోనే ఉంది. మాకు తెలియకుండ ఇద్దరు అక్రమం చేసి మా భూమిలో నూతన గృహాలు నిర్మిస్తున్నారన్నారు. ఇట్టి నిర్మాణం పై ఆర్డీవోకు, ఎమ్మార్వోకు, మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాకలి ఐలమ్మ వారసులం అగ్రకులాలు రజకులల పై దౌర్జన్యం చేసి భూమిని లాక్కుంటే అడ్డుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కి లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందించిన స్పందించ లేదన్నారు. మా పేద కుటుంబానికి అయిదుగుంటల భూమి కుటుంబానికి ఆసరాగా నిలిచిందని ప్రశాంత్ తల్లి కన్నీరు కార్చారు. అగ్రకులాలు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇళ్లను ప్రభుత్వ అధికారులు వెంటనే నిలిపివేయాలన్నారు. పేదోడు ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ కొరకు మున్సిపల్ అధికారులు భూమి యొక్క పూర్తి వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సమాచారం ఇస్తారని. మా భూమిలో ఇతరులు ఇల్లు కట్టుకుంటే పర్మిషన్లు ఎలా ఇచ్చారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్, ఎంఆర్ఓ అధికారులు భూమిని సర్వే చేయించి మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్దండి గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవము



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామ మాల సంఘ భవనము నందు ఎర్దండి గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో ఎస్సీ బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గుడిసెల పెద్దులు మాట్లాడు పలు అంశముల పై చర్చించి అభ్యంతరములు, అర్జీల సలహాలు తీసుకున్నారు. ఎస్సీ ఎస్టీలు వాళ్లకు సంబంధించిన హక్కుల గురించి, ముఖ్యంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రోత్సాహకాల గురించి వివరించారు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సామల్ల రమేష్ మాట్లాడుతూ ఏలాంటి కుల వివక్షత చూపించిన కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పూదరి మనోజ్ సంఘ అధ్యక్షులు నీరటి రమణ, వరుణ్, తిరుపతి సంఘ సభ్యులురవి, రతన్, నర్సయ్య, ప్రవీణ్, సుభాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం నేరడిగొండ :** నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన విజయ్ రెడ్డి కుమార్తె వివాహం ఆదిలాబాద్ పట్టణంలోని తనిషా గార్డెన్లో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

